teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 324 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 12 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## స్కూల్ విద్యార్థులకు అలర్ట్

### నేడు వర్కింగ్ డేగా ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని స్కూల్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. రెండో శనివారం సాధారణంగా రెండో శనివారం నాడు స్కూళ్లకు హాలిడే. కానీ నేడు వర్కింగ్ డేగా ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు తెరిచే ఉండనున్నాయి. మొత్తానికి రెండో శనివారం రద్దయింది. ఇక ఒకటో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఈరోజు ఇంగ్లీష్ ఎగ్జామ్, ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు సోషల్ స్టడీస్, 8, 9వ తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు.

## వరంగల్‌లో మెగాజాబ్ మేళాకు భారీ స్పందన



- అధిక సంఖ్యలో హాజరైన నిరుద్యోగులు
- ఒక్కసారిగా ప్రవేశించడంతో ప్రధాన ద్వారం అద్దాలు ధ్వంసం
- ముగ్గురు నిరుద్యోగ మహిళలకు గాయాలు
- మంత్రి కొండా సురేఖ మేళాను ప్రారంభించిన కాసేపటికే ఘటన
- 11 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాం: మంత్రి సురేఖ

వరంగల్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): శుక్రవారం వరంగల్‌లో నిర్వహించిన మెగాజాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. ఎంకే నాయుడు ఫంక్షన్ హాలఖలో నిర్వహించిన జాబ్ మేళాకు యువత భారీగా తరలి రావడంతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. గేట్ తీయగానే నిరుద్యోగులు ఒక్కసారిగా

మిగతా 2 లో

## ఖాళీగా ఉన్న కమీషన్లకు చైర్మన్ల నియామకం



- హెచ్ఆర్సీ చైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్
- లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి

02




## భూ భారతి యాక్ట్ ఆవిష్కరణకు డేట్ ఫిక్స్

### ఈ నెల 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్

- ఈ మేరకు ముమ్మరంగా ఏర్పాట్లు
- భూ భారతి చట్టం ప్రావిజన్స్‌తో కొత్త పోర్టల్
- సులభతరంకానున్న భూ రికార్డుల నమోదు

తెలంగాణ భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్స్) యాక్ట్, 2025 ఆవిష్కరణకు డేట్ ఫిక్స్ అయ్యింది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రావిజన్స్‌తో కొత్త పోర్టల్‌ని ప్రారంభించనున్నారు.



## జూలై 31 వరకు అందుబాటులో పద్మ అవార్డులు నామినేషన్లు

- మార్చి 15న ప్రారంభమైన ప్రక్రియ
- ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తాం: కేంద్ర హెూం శాఖ

02



## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

- జూన్ 15 నుంచి జూన్ 30 మధ్య పరీక్షలు
- పాఠశాల విద్యశాఖ నోటిఫికేషన్లో వెల్లడి

02



## హైద్రాబాద్ మెట్రో ఫ్యూచర్ సిటీ వరకు విస్తరణ

- సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు

02

## బిఆర్ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి




- బీఆర్ఎస్ సభ అనుమతిపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు
- వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని సూచనలు
- అనుమతి నిరాకరించడంతో హైకోర్టులో పిటిషన్
- తదుపరి విచారణ ఏప్రిల్ 17 కి వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వరంగల్ సభ అనుమతిపై వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వరంగల్ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ అనుమతిపై పరిశీలిస్తున్నామని వారం రోజుల్లో సభ అనుమతి పై నిర్ణయం తీసుకుంటామని

మిగతా 2 లో




## రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో కీలక పరిణామం

- ఎట్టకేలకు తెరుచుకోనున్న 354 పశు ఆరోగ్య ఉపకేంద్రాలు
- ఏర్పడ్డ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో గత పది సంవత్సరాలుగా మూతపడి ఉన్న 354 గ్రామీణ పశు ఆరోగ్య ఉపకేంద్రాలు ఎట్టకేలకు తిరిగి తెరుచుకోనున్నాయి. లైవ్ స్టాక్ అసిస్టెంట్ (ఎల్ఎస్ఏ ) పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయకపోవడంతో ఈ కేంద్రాలు పని చేయలేక పోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆ శాఖ సంచాలకులు గోపి దృష్టికి ఈ

మిగతా 2 లో



## మూసీ పునరుజ్జీవనంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా

### ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): మూసీ పునరుజ్జీవనం పై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాపూ ఘాట్ వద్ద నిర్మించ

మిగతా 2 లో

## హెచ్‌సీయూలో రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం

- కర్త, కర్మ, క్రియ, సూత్ర, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డి..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు
- వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్



హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): హెచ్‌సీయూ భూముల్లో పర్యావరణ విధ్వంసమే కాదు. రూ.10 వేల కోట్ల బడా ఆర్థిక మోసం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ భూ

మిగతా 2 లో



## వారణాసి యువతిపై అత్యాచారంపై స్పందించిన ప్రధాని

### మృగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మోదీ ఆదేశాలు

## జిల్లాలో ప్రారంభమైన టెక్స్ పోర్ట్ యూనిట్

- 800 మంది మహిళలకి ఉద్యోగ పత్రాలు అందజేత
- పాల్గొన్న రాష్ట్ర మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం



.. వివరాలు 2లో

# భూ భారతి యాక్ట్, 2025 ఆవిష్కరణకు డేట్ ఫిక్స్




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్స్) యాక్ట్, 2025 ఆవిష్కరణకు డేట్ ఫిక్స్ అయ్యింది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రావిజన్స్‌తో కొత్త పోర్టల్‌ని ప్రారంభించనున్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజునే సామాన్య రైతులకు మేలైన సేవలందించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. శిల్ప కళావేదికలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్లను సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకురానున్న ఈ కొత్త చట్టంలో కీలక అంశాలు ఉన్నాయి. గతంలో ఉన్న ధరణి స్థానంలో భూ భారతి అమల్లోకి వస్తే అనేక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ధరణిని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించింది. త్వరలోనే అమల్లోకి రానుంది. ఇప్పటికే శాసన ప్రక్రియ ముగిసింది. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి గతంలో పోర్టల్లో 33 మాడ్యూళ్లు ఉండేవి. అయితే భూ భారతిలో ఈ విధానాన్ని సులభతరం చేసినట్లు సమాచారం. కొత్త చట్టం కింద రికార్డులను నమోదు చేయనున్నారు. ఈ చట్టం ప్రకారం మ్యుటేషన్‌కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుంది. వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుంది. నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయి. భూ- భారతిలో ఎవరైనా ఎక్కడి నుంచైనా భూముల వివరాలను చూసుకునేలా డిసైన్ చేశారు. ప్రతి భూకమతానికి భూ ఆధార్ ఉండనుంది. హక్కుల బదలాయింపు జరిగినా గ్రామ పహాణీలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. 2014 జూన్ 2 ముందుకు జరిగిన సాదా బైనామాలను కూడా క్రమబద్ధీకరించనున్నట్లు సమాచారం.

## హైదరాబాద్ మెట్రో ఫ్యూచర్ సిటీ వరకు విస్తరణ



హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ మెట్రోను ఫ్యూచర్ సిటీ వరకు విస్తరించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం రీజనల్ రింగు రోడ్డు, మెట్రో రెండో దశపై సమీక్షా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మెట్రో రెండవ దశలో మొత్తం 76.4కిమీల విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ పంపింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే ఈ పనులు మొదలు పెట్టేందుకు సర్వం సిద్ధం చేస్తోంది సర్కార్. 2వ దశలో మెట్రో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు విస్తరించనుండగా దానిని ఫ్యూచర్ సిటీ వరకు పొడిగించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్ఆర్ఆర్ పనులపై దృష్టిసారించిన సీఎం రెడ్డి హైదరాబాద్-విజయవాడ గ్రీన్ కారిడార్ పై ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు.

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

అంశాన్ని తీసుకెళ్లిన అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తుల ఫలితంగా ఉద్యోగుల సీనియార్టీ వివాదం కూడా పరిష్కారం అయ్యింది. దీంతో వెటర్నరీ అసిస్టెంట్లకు లైవ్ స్టాక్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించడంతో అక్కడ 354 ఖాళీ పోస్టులు ఏర్పడ్డాయి. ఈ ఖాళీలను త్వరలో పశుసంవర్ధక డిప్లొమా పూర్తి చేసిన నిరుద్యోగుల ద్వారా భర్తీ చేయనున్నట్లు సమాచారం. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య సేవలు మరింత బలోపేతం కానుండగా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఉద్యోగ సీనియారిటీ అంశం పరిష్కారం అయినందుకు గాను ఈ సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ వెటర్నరీ ఫోరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, కార్యదర్శి అభిషేక్, ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మూసీ పునరుజ్జీవనంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా

మొదటి పేజీ తరువాయి

తలపెట్టిన గాంధీ సరోవర్ తో పాటు మీర్ ఆలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పైన బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని, ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్‌ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం వారికి పలు సూచనలు చేశారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా, సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అధిక ప్రాధాన్యత ఉండే విధంగా డిజైన్లను ఎంచుకోవాలన్నారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లు ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని తెలిపారు. సింగపూర్‌లోని గార్డెన్స్ బై ది బే' ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలన్నారు.
వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్‌తో కూడిన డిజైన్లు ఉండాలని సూచించారు. బోటింగ్‌తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హెూటల్స్ అందుబాటులో ఉండాలని, ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలన్నారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని వెల్లడించారు. మీర్ అలం ట్యాంక్‌లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు రూపొందించాలిని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించి ఆ మేరకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు.
మీర్ ఆలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్‌ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని, ఇక్కడి అభివృద్ధి ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని జూ పార్కును అప్‌గ్రేడ్ చేయాలని తెలియజేశారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్‌గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.



## వరంగల్‌లో మెగాజాబ్ మేళాకు భారీ స్పందన





మొదటి పేజీ తరువాయి

దూసుకురావడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఫంక్షన్ హాల్ ప్రధాన ద్వారం అద్దాలు ధ్వంసమయ్యాయి. ముగ్గురు నిరుద్యోగ మహిళలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మంత్రి కొండా సురేఖ జాబ్ మేళాను ప్రారంభించి వెళ్లిన కాసేపటికే ఈ ఘటన జరిగింది. కాగా, 60 కంపెనీల ద్వారా 11 వేల మంది నిరుద్యోగ యువతకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగం కల్పిస్తున్నామని రాష్ట్ర ఐటీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగరంలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో కొండా దంపతులు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఎన్నికల ముందు చెప్పిన విధంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన విధంగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని గత పది సంవత్సరాలలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉద్యోగాలు లేకుండా పోయాయని మంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో నిమగ్నమయ్యారని, ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టమని అందుకే జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని కొండా సురేఖ చెప్పారు.




## హెచ్‌సీయూలో రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం

మొదటి పేజీ తరువాయి



కుంభకోణం కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డి నే అన్నారు. అంతేకాదు ఈ కుంభకోణంలో బీజేపీ ఎంపీ పాత్ర ఉందని దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంతో బీజేపీ కుమ్మక్కు అయిందని భావించాల్సి వస్తుందని అన్నారు. అంతేకాదు కేంద్ర ప్రభుత్వం సరిగా స్పందించకపోతే కోర్టుకు పోతామని కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రధానమంత్రిని ఆర్థిక శాఖ మంత్రిని కలిసి ఈ మొత్తం వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని అన్నారు. మిత్రపక్షాల ద్వారా లోక్ సభ, రాజ్యసభల్లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. గురువారం వచ్చిన అపెక్స్ కమిటీ పర్యావరణ విధ్వంసంపై విచారణ జరిపింది. అందుకే ఈ ఆర్థిక మోసంపై తాము ఫిర్యాదు చేయలేదని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి 1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడి దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాన్ని ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్, బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలి' అని కేటీఆర్ హితవు పలికారు. ఈ దేశంలో సామాన్యుడు బ్యాంకు లోన్ తీసుకోవాలంటే 100 డాక్యుమెంట్స్‌ను వెరిఫై చేసి 100 కొర్రీలు పెట్టి లోన్ ఇస్తారు. అదే ఒక సంపన్నుడు అధికారపక్షంతో అనుబంధం ఉన్నవాడు లోన్ అడిగితే నిమిషాల్లోనే మంజూరు చేస్తారు. కనీసం భూమి ఉందో లేదో కూడా చెక్ చేయరు ఇక్కడ కూడా అదే జరిగింది. ఐసీఐసీఐ లాంటి దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు, భూయాజమాన్య హక్కును పరిశీలించకుండానే ఆ భూమి ఎవరిదో తెలుసుకోకుండానే పదివేల కోట్లు లోన్ ఇవ్వడం ఆశ్చర్యం. ఇన్ని క్లూస్ ఇచ్చాక జర్నలిస్టులు ఇన్వెస్టిగేషన్ చేయాలి అని కేటీఆర్ అన్నారు.

## వారణాసి యువతిపై అత్యాచారంపై స్పందించిన ప్రధాని



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): యూపీలోని వారణాసిలో 19ఏళ్ల యువతిపై 23 మంది అత్యాచారానికి పాల్పడిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. శుక్రవారం తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసికి చేరుకున్న మోదీ. అక్కడ జరిగే బహిరంగ సభలో ప్రసంగించడానికి ముందు రూ.3 వేల 880 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అంతకంటే ముందు వారణాసిలో దిగిన వెంటనే, 19 ఏళ్ల యువతిపై ఇటీవల జరిగిన దారుణమైన అత్యాచార సంఘటన గురించి వారణాసి పోలీసు కమిషనర్, డివిజనల్ కమిషనర్, జిల్లా మేజిస్ట్రేట్ నుండి మోదీ కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మోదీ ఆదేశించారు. మత్తు ఇచ్చి చాలా రోజుల పాటు అత్యాచారం. ఈ కేసులో, మొత్తం తొమ్మిది మంది నిందితులను జిల్లా, సెషన్స్ కోర్టు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఏప్రిల్ 4న బాధితురాలు అపస్మారక స్థితిలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మొత్తం 23 మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి 9 మందిని అరెస్టు చేశామని, మిగిలిన నిందితులను త్వరలో అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు. లాల్పూర్ పాండేపూర్ పోలీస్ స్టేషన్లో సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడింది. యువతిని ప్రలోభపెట్టి తీసుకెళ్లి మత్తు ఇచ్చి చాలా రోజుల పాటు అత్యాచారం చేశారని పోలీసులు తెలిపారు. 7 రోజుల వ్యవధిలో 23 మంది తనపై అత్యాచారం చేశారని బాధితురాలు ఆరోపించింది.

## హైదరాబాద్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని పలు కీలక ప్రాంతాల గుండా సాగుతూ తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది.

**హనుమాన్ శోభాయాత్ర రూట్ మ్యాప్**

గౌలిగూడ, పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్‌కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్‌పేట రోడ్డు, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట్ రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, ది రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపీరియల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ టెంపుల్ వద్దకు శోభాయాత్ర కొనసాగనుంది. ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ఫ్లై ఓవర్, ప్రకాశ్ నగర్ ఫ్లై ఓవర్, పారడైస్ ఫ్లై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్ చేరుకోవాలని సూచించారు.

## జూలై 31 వరకు అందుబాటులో పద్మ అవార్డులు నామినేషన్లు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): 2026 గణతంత్ర దినోత్సవం నాడు ప్రకటించబడే పద్మ అవార్డులు 2026 కి నామినేషన్లు ఈ సంవత్సరం జూలై 31 వరకు తెరిచి ఉంటాయి. నామినేషన్ ప్రక్రియ మార్చి 15న ప్రారంభమైంది. పద్మ అవార్డులకు నామినేషన్లు మరియు సిఫార్సులను రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తామని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తెలిపింది. పద్మ అవార్డులు – పద్మ విభూషణ్, పద్మ భూషణ్ మరియు పద్మశ్రీ – దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. ఈ అవార్డులు విశిష్ట కృషిని గుర్తించడానికి ప్రయత్నిస్తాయి మరియు కళ, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ మరియు ఇంజనీరింగ్, ప్రజా వ్యవహారాలు, పౌర సేవ మరియు వాణిజ్యం మరియు పరిశ్రమ వంటి అన్ని విభాగాలలో విశిష్ట మరియు అసాధారణ విజయాలకు ఇవ్వబడతాయి. జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేకుండా అందరు వ్యక్తులు ఈ అవార్డులకు అర్హులు.

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు మరో కీలక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 15 నుంచి జూన్ 30 మధ్య టెట్ పరీక్షలు నిర్వహించున్నట్టు పాఠశాల విద్యశాఖ నోటిఫికేషన్లో పేర్కొంది. కాగా బీసీ రిజర్వేషన్ల బిల్లు సంగతి తేలాక రాష్ట్రంలో భారీగా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగా టీచర్ ఉద్యోగ అభ్యర్థులకు నిర్వహించే టెట్ పరీక్షను నిర్వహించేందుకు సిద్ధం అయింది. అయితే ఏడాదికి రెండుసార్లు టెట్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటోంది. కాగా ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉంచుతామని అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ 15 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరించనుండగా జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలు నిర్వహించి జూలై 22న ఫలితాలు విడుదల చేయనున్నారు. ఇక ఒక పేపర్ మాత్రమే రాసే వారికి రూ. 750, రెండు పేపర్లు రాసేవారికి రూ.1000 గా ఫీజు నిర్ణయించారు.

## ఖాళీగా ఉన్న కమీషన్లకు చైర్మన్ల నియామకం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): చాలా కాలంగా ఖాళీగా ఉన్న తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. తెలంగాణ లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి, ఉప లోకాయుక్తగా బీఎస్ జగ్జీవన్ కుమార్, హెచ్ఆర్సీ చైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్, హెచ్ఆర్సీ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి.కిషోర్‌ను నియమించింది. ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా వీరి నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలకు గత శనివారమే గవర్నర్ ఆమోదం తెలిపారు. తెలంగాణ లోకాయుక్త రాజశేఖర్ రెడ్డి, హెచ్ఆర్సీ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ నల్గొండ జిల్లా వాసులు కావడం విశేషం.

## బిఆర్ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఏప్రిల్ 17 లోపు సభ అనుమతి పై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది హైకోర్టు. ఈ మేరకు వరంగల్ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణ ఏప్రిల్ 17 కి వాయిదా వేసింది కోర్టు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ 27 న హనుమకొండలోని ఎల్క తుర్తిలో సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ తెలిపింది. దీనికి పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన హైకోర్టు. సభ అనుమతిపై వారం రోజుల్లో తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకులపై మాజీ సీఎం కేసీఆర్ జిల్లాల వారీగా భేటీ అయ్యారు. భారీగా జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

## జిల్లాలో ప్రారంభమైన టెక్స్ పోర్ట్ యూనిట్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్లా జిల్లాలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం అయింది. టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్. బారతదేశంలో మొట్ట మొదటిసారిగా సిరిసిల్లలో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభం అయింది. తెలంగాణలో మహిళలకు ఉపాధి నిమిత్తం టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు సుమారు 800 మంది మహిళలకి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్. ఉద్యోగ శిక్షణనిచ్చి ట్రైనింగ్ సమయంలో రూ.1000 స్టైఫండ్ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం సిరిసిల్లలోనే టెక్స్ పోర్ట్‌లో ఉద్యోగం లభించనుంది.



# బడుగుల ఆశాజ్యోతి పూలే కు భారతరత్న ఇవ్వాలి

**- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్.**



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్11(తీన్మార్ న్యూస్) : కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు, స్త్రీలు చదువుకోవాల్సిందే అని పట్టుబట్టి,ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త, బడుగు బలహీన పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశాడు.ఆ మహనీయునీ జన్మదిన సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించిన శ్రీనివాస్ సాగర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రపంచాన్ని వదిలి 125 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం స్ఫూర్తిని పంచుతుందన్నారు.సమాజంలో అన్ని వర్గాలకూ సమాన హక్కులు ఉండాలనీ,స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందే అని పోరాటం చేసి, దేశాన్నే మేల్కొలిపిన మహనీయుడు,అగ్రవర్ణాల నుంచి కుల వివక్షను ఎదుర్కొన్నా.. ఆఖరికి చదువుకునేందుకు పరిస్థితులు సహకరించకున్నా.అన్నీ తట్టుకుని.. అందరి కోసం జీవితం అంకితం చేసిన గొప్ప మహానుభావుడు పూలే అని అన్నారు.సత్య శోధక్ సమాజ్ పేరుతో ఓ సంస్థ ఏర్పాటు చేసి బలహీన వర్గాల తరఫున వారికి అన్ని హక్కులూ అందాలని పోరాడిన గొప్ప పోరాట యోధుడు పూలే అని శ్రీనివాస్ సాగర్ అన్నారు.బ్రాహ్మణేతర ఉద్యమానికి నాయకత్వం వహించి శూద్ర,అతి శూద్ర ఐక్య పోరాటాలకు ఊపిరిలూదిన తొలితరం సామాజిక విప్లవకారుడు అని సత్యశోధక సమాజ్ నిర్మాణం ద్వారా విద్యనీ,జ్ఞానాన్నీ,హే వాతుబద్ధతనీ,మానవహక్కుల స్పృహనీ,స్త్రీలను సమానంగా చూడవలసిన ఆవశ్యకతను ఎలుగెత్తి చాటిన గొప్ప వ్యక్తి అన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, బీసీ జర్నలిస్టు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేష్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ కో కన్వీనర్ కేశవులు, పాలమూరు వనజీవి, సామాజిక కార్యకర్త రామానంద్, బీసీ సమాజ్ నాయకులు రాఘవేందర్ గౌడ్, వీరప్ప, మల్లేపల్లి నరసింహ, భీమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా మొగిలన్న





**దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్11(తీన్మార్ న్యూస్):** ప్రపంచ మేధావి,భారతరత్న, రాజ్యాంగ నిర్మాత,ఈ దేశానికి దిశ నిర్దేశాన్ని చూపించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ ఉత్సవాల కమిటీ వేయాలని,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కెరటం,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్,మాదిగ జె. ఎ. సి.వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి విచ్చేసినారు.ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ చైర్మన్ గా మీసాల మల్లేష్ ను ఎన్నుకున్నారు.ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్ గా రాపోలు రాములు ను మరియు కన్వీనర్ ను ఎన్నుకున్నారు.మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మొగిలన్న ను అంబేద్కర్ రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. కమిటీ తదనంతరం కమిటీలో సభ్యులంతా ఏప్రిల్ 14న, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని,జై భీమ్ ర్యాలీ తీయాలని అన్నారు.ఈ ర్యాలీ ఏప్రిల్ 14న సాయంత్రం నాలుగు గంటలకు భాషీర్ భాగ్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం నుండి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు కావున ఈ ర్యాలీలో అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, కవులు,కళాకారులు, మేధావులు, విద్యార్థులు, తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ ర్యాలిని జయప్రదం కోరుతున్నామని తెలియజేశారు.

# అధ్వానంగా అజ్జకొల్లు గ్రామ పాలన

**అధికారులకు వినతి పత్రం అందజేసిన గ్రామ యువకులు**




దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్11(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలోని అధికారుల పాలన అధ్వానంగా ఉందని దయచేసి మా గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి కి ఆజ్జకొల్లు గ్రామ యువకులు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీలలో స్తంభాలకు విధి లైట్ల లేక గ్రామం చీకట్లో ఉంటుందని గ్రామాన్ని ఎవరు పట్టించుకోవడంలేదని యువకులు కోరారు.గ్రామం అస్తవ్యస్తంగా మారిందని,అదేవిధంగా అజ్జకొల్లు గ్రామం నుంచి ఎర్రగట్టు వరకు రోడ్డు కు ఇరువైపులా ప్రయాణకులకు వాహనదారులకు ముండ్ల కంపలు పొదలు విపరీతంగా పెరిగి ప్రమాదాలకు గురి చేస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కావలి అశోక్ కుమార్,కృష్ణారెడ్డి, బాలకృష్ణ,విష్ణు,మొగిలి,రాజు, అశోక్,మేఘశ్యామ్,రాంచందర్, ఎర్గటి చంద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ భద్రత కోసం పోలీస్

**నేర రహిత గ్రామంగా రామన్ పాడు.**

**గ్రామస్థులను అభినందించిన జిల్లా ఎస్పీ.**

**గ్రామస్తులందరూ సోదర భావంతో మెలగాలి**

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్11(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపురం మండలం రామన్ పాడు గ్రామంలో సైబర్ నేరాలపైన,ఆన్ లైన్ బెట్టింగ్, గంజాయి,డ్రగ్స్ మత్తుమందులపై,రోడ్డు ప్రమాదాలపై శాంతిభద్రతలపై జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు సిఐ,ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రామన్ పాడు గ్రామం నేరరహితమని తెలియడంతో ఆశ్చర్య పోయారు.రాష్ట్రంలోనే నేర రహిత గ్రామం ఉందోలేదో తెలియదని కానీ వనపర్తి జిల్లాలో నేరరహిత గ్రామం ఉన్నందుకు ఆ గ్రామ ప్రజలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉందన్నారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం,శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు.గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు.మన గ్రామ వాతావరణం మన పిల్లల,యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుంది.పెద్దలను చూసి యువత అదే మార్గంలో నడుస్తుంది.సమస్యలు సృష్టిస్తారు,గొడవలు పాల్పడతారు అని ఒక వ్యక్తిపై రౌడీ షీటర్,సస్పెక్ట్ షీటర్ గా పోలీసు రికార్డ్ లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుంన్నారు.ఎలాంటి అల్లర్లు జరిగిన,ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తాము.మీ ఇంటికి ఎన్నికల సమయంలో ఇతర అత్యవసర సమయంలో పోలీసు వారు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు అంటే మీకు చెడు పేరు వస్తుంది.యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో,విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, వీసా పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను,పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 6303923211 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు చేస్తామన్నారు.ఉచిత భాహుమతులు,తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి,లాటరీ వచ్చినది,తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము,డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు.బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు.అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు.రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి,మద్యం తాగి వాహనాలు నడపవద్దు,పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.పేకాట, బెట్టింగ్ లాంటి,బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు.వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలని,శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ శివకుమార్,స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్,మధనాపూర్ ఎస్సై శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిబా పూలే కి ఘనంగా నివాళులు

**నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్.జి.చిన్నారెడ్డి, దివ్య**



వనపర్తి, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా, శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జ్యోతిబా పూలే గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్. ఈ సందర్భంగా డాక్టర్.జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ,

మన దేశంలో సామాజిక సమానత్వానికి బాట వేసిన మహోన్నత మహానుభావుల్లోమహాత్మా జ్యోతిరావు పూలే గారు ఒకరు అని అన్నారు. మహిళా విద్యకు తొలి పాఠశాలను స్థాపించి, తన సతీమణి సావిత్రీబాయి పూలే గారితో కలిసి, దేశంలో తొలి గురువుగా మారారు అని అన్నారు. సత్యశోధక సమాజాన్ని (1873) ఏర్పాటు చేసి, సామాజిక వివక్ష, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారు. దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు విద్య, స్వాభిమానాన్ని అందించేందుకు జీవితాన్ని అంకితం చేశారు. బాల్యవివాహ వ్యతిరేకంగా, సతీ సాగమన వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు అని అన్నారు ఈ జయంతి సందర్భంగామనమంతా సమానత్వం, విద్యా హక్కు, న్యాయం కోసం పోరాడిన మహానేతను గౌరవంగా స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

# నేడు వెల్టూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి**

**ఆహ్వానిస్తున్న వారు ఆర్.జగదీశ్వర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**



పెద్దమందడి. ఏప్రిల్ 11 తీన్మార్ న్యూస్ పెద్దమందడి మండలం, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నేడు శనివారం రోజు వెంటూరు గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజు ఆర్.జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు) నేతృత్వంలో, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవం చేయుచున్న సందర్భంగా, కొనుగోలు కేంద్రాలను, శుక్రవారం రోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ రెడ్డి, గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, స్వయంగా పరిశీలించడం జరిగింది. రైతులకు అనుకూలంగా స్థలము: గవర్నమెంట్ పీహెసి దగ్గర & వీవర్స్ కాలనీ గోదాం దగ్గర కేంద్రాల ఎంపిక. శనివారం రోజున ఉదయం 9:00 గం౹౹ల లకు వరి ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగును. ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మరియు వైస్ చైర్మన్ కె.రామకృష్ణ రెడ్డి, రాక సందర్భంగా, శుక్రవారం రోజు స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించిన కాంగ్రెస్ పెద్దలు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేయునది ఏమనగా, నేడు జరిగే ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి హాజరవుతున్నారు, కాబట్టి ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరు కాగలరని, ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు నడిపించాలని ఆర్. జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామ రైతులు, మరియు రైతు కూలీలు, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు, మరియు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ఇట్టి ప్రోగ్రామ్ ను విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా చిలుకటోని పల్లి గ్రామంలో, కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించటం జరుగును. సమయం ఉదయం 10:00 గంటలకు ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి గారు విచ్చేస్తున్న సందర్భంగా, ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా వెళ్ళు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు) ఒక ప్రకటనలో తెలిపారు.

# అల్వాల గ్రామంలో విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్






**విజేతగా నిలిచిన మనిగిళ్ళ భారతి కమ్యూనికేషన్ టీం**

**మొదటి బహుమతిగా 30,016/-స్పాన్సర్ చేసిన తూడి శ్రీనివాస్ రెడ్డి.**

**రెండవ బహుమతిగా 20,016/- రూ. స్పాన్సర్ చేసిన జి.సుదర్శన్ రెడ్డి**

పెద్దమందడి, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో.. ఉగాది పండగలు పురస్కరించుకొని గత వారం రోజుల నుండి జరుగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ కార్క్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం విజయవంతంగా ముగిసింది...జిల్లా స్థాయిలో జరిగిన ఈ క్రికెట్ మ్యాచ్ కి 15 జట్టులు పోటిపడ్డాయి.శుక్రవారం ఫైనల్ మ్యాచ్ గా మణిగిల్ల భారతి కమ్యూనికేషన్, పెద్దమందడి పోలీసు 11 టీం తల్లపడ్డాయి,మొదటి ఇన్నింగ్స్ లో పెద్దమందడి పోలీస్ 11.టీం 76 పరుగులు తియ్యగా.. మనిగిల్ల భారతి కమ్యూనికేషన్స్ 77 పరుగులు తీసి విజయం సాధించి మొదటి బహుమతిని 30,016/- రూపాయలు దక్కించుకుంది, రెండవ బహుమతిగా రన్నర్ ఆఫ్ ద మ్యాచ్ మ్యాచ్ పెద్దమందడి పోలీసు 11 టీం 20,016/- రూపాయలు పొందింది. యువతులు ప్రోత్సహిస్తూ మొదటి బహుమతిని తూడి శ్రీనివాస్ రెడ్డి, రెండవ బహుమతి అల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ జి. సుదర్శన్ రెడ్డి .స్పాన్సర్షిప్ చేశారు. మొదటి బహుమతిని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా మనిగిళ్ల భారతి కమ్యూనికేషన్స్ టీం కెప్టెన్ మహేష్ అందుకున్నారు. రెండవ బహుమతిని గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి చేతుల మీదుగా పెద్దమందడి కెప్టెన్ నాగరాజు అందుకున్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని వెల్టూర్

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పెద్దమందడి ఎస్.ఐ శివకుమార్ యాదవ్



పెద్దమందడి, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): వారం రోజులుగా ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తున్నా యని, గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ యాదవ్ సూచించారు. వర్షం పడుతున్న సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాల వద్ద ఉ ండకూడదన్నారు. ఈదురు గాలుల కారణం గా రోడ్లపై చెట్లు విగిరిపడే ప్రమాదం ఉండడంతో రాత్రి ప్రయాణాలు తగ్గించాలని, తప్పనిసరి అయి తే తప్ప బయటికి వెళ్లకూడదని కోరారు. ఉరుము లు, మెరుపుల కారణంగా పిడుగు పడే అవకాశం ఉ న్నందున పొలాల వద్ద ఉండే రైతులు, పశువుల, గొర్రెల కాపరులు జాగ్రత్తగా ఉండాలన్నారు .

# తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం మోడీ దౌత్య విజయానికి ప్రతీక

## ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 :** ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఎ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత పక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోడీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

# తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

## రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు

## కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటన



**చెన్నై,ఏప్రిల్11 :** మరోమారు తమిళనాట అన్నాడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు కుదరింది. ముందు అనుకున్నట్లుగా బిజెపి అధ్యక్షుడు అన్ఆమలై తప్పుకోవడం..పొత్తు కుదరడం చకచకా సాగాయి.

వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేపీ కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ- చేయనున్నట్టు- చెప్పారు. అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చోసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు. డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటు- చేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

# భారత్,చైనా సుంకాల గొడవ భారత్ అప్రమత్తంగానే ఉందన్న జైశంకర్



**న్యూఢిల్లీ,ఏప్రిల్11 :** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతుంది. దీంతో ప్రపంచం తీవ్ర గందరగోళానికి గురైతుంది. ఇక, ఈ వివాదంపై న్యూఢిల్లీలో జరిగిన కార్నెగీ ఇండియా గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్‌లో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. భారతదేశం తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రెండు అతి పెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య పరంగా నువ్వానేనా అన్నట్లుగా సుంకాల యుద్ధం సాగుతోందన్నారు. జనవరి 20వ తేదీన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగాఅధికారం చేపట్టిన వెంటనే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం వాషింగ్టన్‌తో చర్చలను వేగవంతం చేశామని కేంద్రమంత్రి జైశంకర్ అన్నారు. కానీ, ట్రంప్ తన మొదటి పదవీకాలం సమయంలో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చక పోవడంతో ఇండో- అమెరికా వాణిజ్య విధానంపై తీవ్రమవుతున్న అనిశ్చితి నెలకొందన్నారు. కాగా, ఇప్పుడు మాత్రం ఆ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ప్రయత్నిస్తోందని తేల్చి చెప్పారు. అయితే, ప్రస్తుతం అమెరికాలో ఆందోళనకర వాతావరణం నెలకొనడంతో.. చర్చల్లో వేగం తగ్గిపోయిందన్నారు. అయితే, యుఎస్-చైనా మధ్య సంబంధాలు చాలా భిన్నంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక, 1947లో భారత్ కి స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత అమెరికా- చైనా మధ్య తీవ్రమైన పోటీ- ఉండేది.. ఆ పోటీ-లో మేము చిక్కుకుపోయామన్నారు.. కాగా, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్నది వాణిజ్యం, రాజకీయం, రక్షణ సమస్య కాదు.. ఇది చాలా సున్నితమైన అంశమని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వెల్లడించారు.



# యూపిలో భారీ వర్షాలతో అతలాకుతలం

## 22మంది మృతి చెందినట్లు వెల్లడి.. సాయం ప్రకటించిన సిఎం యోగి

**లక్నో,ఏప్రిల్ 11 :** ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఘ్రూజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటు-ంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.

# నేడు హనుమత్ జయంతి

## కొండగట్టులో ప్రత్యేక పూజలు



**జగిత్యాల,ఏప్రిల్ 11 :** శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది. ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్థ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్థ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్దలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి. అలాగే నివారించాల్సిన పద్ధతులు కూడా ఉన్నాయి. దృక్ పంచాంగం ప్రకారం చైత్ర మాసం పౌర్ణమి తిథి శనివారం, ఏప్రిల్ 12వ తేదీ హనుమంతుడి జయంతిని పౌర్ణమి రోజు జరుపుకోనున్నారు. హిందూ మతంలో ముఖ్యమైన పంగడ కనుక చాలా మంది ఈ రోజు ఉపవాసం ఉంటారు. హనుమంతుడిని అత్యంత భక్తిశ్రద్దలతో పుజిస్తారు.

# గోశాల గోవుల మృతి ఆరోపణలు సత్యదూరం

## అత్య ప్రచారాలుగా కొట్టి పారేసిన టిటిడి

**తిరుమల,ఏప్రిల్ 11 :** గోశాలలో ఇటీవల గోవులు మృతి చెందాయంటూ కొద్దిమంది సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని టిటిడి ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మృతి చెందిన గోవుల ఫొటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఫొటోలు అసలు గోశాలకు సంబంధించినవి కావు, దురుద్దేశంతో కొద్ది మంది మృతి చెందిన గోవుల ఫొటోలను టిటిడి గోశాలలో మృతి చెందినవిగా చూపించి.. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారం అని కొట్టిపారేసింది.. గోవుల చనిపోయా యంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించిన టిటిడి, ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే ఈ ప్రకటన విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం నకు చెందిన గోశాలలో గోవులు మృతిచెందాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇక, ఈ వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. ఆరోపణలు గుప్పించారు.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. స్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. అయితే, ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ జరుగుతోన్న ప్రచారంపై స్పందించిన టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయంటూ వస్తున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది..



# సీఎస్కే ఐదో ఓటమి..


• కేకేఆర్‌కు 2 పాయింట్లు సమర్పయామి..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఏదీ కూడా కలిసిరావడం లేదు. ప్లేయర్లను మార్చినా.. కెప్టెన్ మారినా ఆ జట్టు ఆటతీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఈ ఎడిషన్‌లో ముంబైతో జరిగిన తొలి మ్యాచ్ ఒక్కటే సీఎస్కేకు గెలుపును అందించింది. ఆ తర్వాత ఆడిన అన్ని మ్యాచుల్లోనూ ఆ జట్టు పరాజయం పాలైంది. శుక్రవారం (ఏప్రిల్ 11) కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌లోనూ 8 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయి.. ఈ టోర్నీలో వరుసగా ఐదో ఓటమిని చవిచూసింది. టోర్నీ చరిత్రలో అతిచెత్త ఓటమి (బంతుల పరంగా) నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 103/9కి పరిమితమైంది. శివమ్ దూబె (29 బంతుల్లో 31 నాటౌట్) టాప్ స్కోరర్. రచిన్ రవీంద్ర (4), డెవాన్ కాన్వే (12), త్రిపాఠి (16), దీపక్ హుడా (0), రవిచంద్రన్ అశ్విన్ (1), రవీంద్ర జడేజా (0), ఎంఎస్ ధోనీ (1) దారుణంగా విఫలమయ్యారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌లో బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, హర్షిత్ రాణా 2, మొయిన్ అలీ 1, వైభవ్ అరోరా 1 వికెట్ పడగొట్టారు. అనంతరం 104 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. మిగతా బ్యాటర్లు కూడా తలా ఓ చేయి వేయడంతో ఆ జట్టు 2 వికెట్లు కోల్పోయి.. 10.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. క్వింటన్ డికాక్ (23), సునీల్ నరైన్ (44), అజింక్య రహానే (20లి), రింకూ సింగ్ (15లి) రాణించారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్ విజయంతో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. ఆర్సీబీ నాలుగో ప్లేసుకు పడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్.. 9వ ప్లేసులో కొనసాగుతోంది.

## రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ గా ఎంఎస్ ధోనీ నియమితులైన సంగతి తెలిసిందే. మోచేతి గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో చెన్నై అంతంతమాత్రంగానే ఆడుతోంది. అటు బౌలర్ల వైఫల్యంతోపాటు, ఇటు మిడిలార్డర్ విఫలం కావడం, వేగంగా పరుగులు సాధించలేక పోవడం ఆ జట్టుకు శాపంగా మారాయి. బ్యాటింగ్ లో రుతురాజ్ ఒక్కడే రాణిస్తున్నాడు. తాజాగా అతను కూడా దూరం కావడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. చెన్నై పరిస్థితి దీనంగా మారిపోయింది. దీంతో ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై పలు సందేహాలు నెలకొంటున్నాయి. ముఖ్యంగా రుతురాజ్ ను భర్తీ చేసే ఆటగాడు ఎవరా..? అని ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రుతురాజ్ గైర్హాజరీలో రాహుల్ త్రిపాఠిని తప్పనిసరిగా టాపార్డర్ లో ఆడించాల్సిన పరిస్థితిలో సీఎస్కే నిలిచింది. తొలి మూడు మ్యాచ్ ల్లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రాహుల్.. పూర్తిగా నిరాశ పర్చాడు. ఆ తర్వాత అతడిని పక్కన పెట్టారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తనకు తుదిజట్టులో చోటు దక్కడం ఖాయంగా మారింది. ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్న రాహుల్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీఎస్కే మిడిలార్డర్లో మార్పులు, చేర్పులు కూడా అనివార్యమయ్యాయి. మరో సీనియర్ ప్లేయర్ దీపక్ హూడా ను జట్టులోకి తీసుకోని పరిస్థితి నెలకొంది. అతను కూడా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాడు. వీరిద్దరూ కాదనుకుంటే ఢిల్లీకి చెందిన యువ ప్లేయర్ వనీశ్ బేడీ, ఆంధ్ర కుర్రాడు షేక్ రషీద్ లను ఆడించవచ్చు. రుతురాజ్ కు రీప్లేస్మెంట్ గా ఎవరినైనా తీసుకునే అవకాశముంది. మరోవైపు ఈ సీజన్లో ఐదు మ్యాచ్ లు ఆడిన చెన్నై.. నాలిగింటిలో ఓడిపోయి, ఒక్కదానిలోనే విజయం సాధించింది. మిగతా తొమ్మిది మ్యాచ్ ల్లో కనిసం ఏడు మ్యాచ్ ల్లో విజయం సాధిస్తేనే ప్లే ఆఫ్ బరిలో ఉంటుంది. ఇక రుతురాజ్ దూరం కావడంతో జట్టును నడిపే భారం ధోనీపైనే పడింది. 2008 నుంచి 2023 వరకు అప్రతిహతంగా చెన్నైని నడిపించిన ధోనీ.. జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఇక గత సీజన్ నుంచి పగ్గాలు రుతురాజ్ కు అందించగా, కనీసం జట్టు ప్లే ఆఫ్స్ కు కూడా చేరలేదు. మధ్యలో కూడా ఒకసారి రవీంద్ర జడేజాను కెప్టెన్ చేయగా, అప్పుడు కూడా జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. అప్పుడు కూడా ధోనీనే జట్టు పగ్గాలు చేపట్టాడు. ఇక కొత్త సారథిపై జట్టు కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ విశ్వాసం వ్యక్తం చేశాడు.

## విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది!!



భారత స్టార్ విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా తను చాలా యానిమే-టెడ్‌గా కనిపించాడు. ఈ మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై 6 వికెట్ల తో సునాయసంగా ఢిల్లీ గెలుపొందింది. మ్యాచ్ మధ్యలో కెప్టెన్ రజత్ పతిదార్ పై అసంతృప్తితోనే కోహ్లీ ఇలా ప్రవర్తించాడని మ్యాచ్ కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్న వీరేంద్ర సెహ్వాగ్, ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించారు. నిజానికి ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆర్సీబీ ఓడిపోయింది. ఆ తర్వాత ఒక దశలో పవర్ ప్లేలో డీసీని బాగా కట్టడి చేసి, మూడు వికెట్లు తీసినా..ఆ తర్వాత పట్టు కోల్పోయి ఓటమి పాలైంది. లోకల్ ప్లేయర్ కేఎల్ రాహుల్ విధ్వంసక ఫిఫ్టీ (53 బంతుల్లో 93 నాటౌట్, 7 ఫోర్లు, 6 సిక్సర్లు)తో జట్టును ఒంటరిగా విజయ తీరాలకు చేర్చాడు. ఇక జట్టు మెంటార్ దినేశ్ కార్తీక్‌తో కోహ్లీ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీనిపై అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హెరెత్తిస్తున్నారు. డీసీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒకనొక దశలో బౌండరీ లైన్ వద్ద విరాట్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అప్పుడే అక్కడికి వచ్చిన మెం టార్ దినేశ్ కార్తీక్ తో ఏదో చర్చిస్తూ కని పించాడు. కాస్త యానిమేటెడ్ గా మైదానం వైపు చేతులు చూపిస్తూ, ఏదో చెబుతూ కనిపించాడు. దానికి దినేశ్ అవునంటూ సమాధానమిచ్చాడు. ఆ తర్వాత ఏదో కంప్లయింట్ చేస్తున్నట్లు విరాట్ బాడీ లాంగ్వేజీ కనిపించింది. నిజానికి దినేశ్ తో అతను ఏం మాట్లాడాడో స్పష్టత లేకపోయినప్పటికీ, కెప్టెన్ రజత్ పై కాస్త అసంతృప్తితోనే చర్చి జరిపినట్లు ప్రచారం అవుతోంది. ఇక డీసీతో ఓటమిపై రజత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటింగ్ వైఫల్యంతోనే జట్టు ఓటమిపాలైందని విమర్శించాడు. ఒక దశలో మంచి ఆరంభం లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదని, 80/1 నుంచి 90/4 గా మారడం ఎంతమాత్రం సరికాదని మండిపడ్డాడు. బ్యాటర్లు సరైన ఇంటెంట్‌తో బ్యాటింగ్ చేయాలని సూచించాడు. బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 163 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (17 బంతుల్లో 37, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (37) తో టాప్ స్కోరర్లు గా నిలిచారు. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను సునాయసంగా ఢిల్లీ పూర్తి చేసింది. 17.5 ఓవర్లలో 4 వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుతమైన ఫిఫ్టీతో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడాడు. బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఈ సీజన్లో నాలుగో విజయం సాధించిన రెండో జట్టుగా గుజరాత్ టైటాన్స్ సరసన నిలిచింది.

## ఆర్సీబీపై రాహుల్ ఫుల్ ఫైర్



చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం జరిగిన మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్ 6వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ విజయంలో దిల్లీ ప్లేయర్ కేఎల్ రాహుల్ (93లి పరుగులు) కీలక ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. తనదైన క్లాస్ బ్యాటింగ్‌తో ఆర్సీబీకి విజయాన్ని దూరం చేశాడు. అయితే గ్రౌండ్‌లో ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే రాహుల్ తాజా మ్యాచ్? అనంతరం ఉగ్రరూపం చూపించాడు. విన్నింగ్ షాట్ బాదిన తర్వాత అతడు అగ్రెసివ్?గా సంబరాలు చేసుకున్నాడు. బ్యాట్?తో మైదానంలో సర్కిల్? గీస్తూ, 'ఇది నా హోం గ్రౌండ్' అని అర్థం వచ్చేలా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఈ సమయంలో రాహుల్ ఫుల్ ఫైర్?లో కనిపించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఈ సంబరాలు ఎవరిని ఉద్దేశించి చేసుకున్నాడో అంటూ నెట్టింట చర్చ మొదలైంది. మరోవైపు 'లోకల్ బాయ్ రాహుల్' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే చిన్నస్వామి తన హోం గ్రౌండ్ అని, ఇక్కడ ఎలా ఆడాలో తనకు బాగా తెలుసని రాహుల్ మ్యాచ్ అనంతరం చెప్పాడు. ' స్టేడియం చిన్నదే కానీ, పిచ్ మాత్రం ఛాలెంజింగ్‌గా. తొలుత 20 ఓవర్లు వికెట్ కీపింగ్ చేయడం వల్ల నాకు కలిసొచ్చింది. ఇక్కడ ఎలా ఆడాలో అర్థమైంది. బంతి నెమ్మదిగా వస్తుందని అనిపించింది. మంచి ఓపెనింగ్ దక్కితే చాలని అనుకున్నా. నేను భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తే వారికి ఏది టార్గెట్ అవుతుందనేది తెలుసు. అందుకే మొదట్లో నెమ్మదిగా ఆడాల్సి వచ్చింది. నా క్యాచ్‌ను వదిలేయడం కూడా కలిసొచ్చింది. ఇది నా గ్రౌండ్. నా హోమ్. నాకంటే ఇంకెవరికి ఇక్కడి పరిస్థితులు తెలుస్తాయి. చిన్నస్వామిలో ఆడడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తా' అని రాహుల్ అన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఆర్సీబీ నిర్దేశించిన 164 పరుగుల టార్గెట్‌ను దిల్లీ 17.5 ఓవర్ల లోనే ఛేదించింది. రాహుల్ (91), ట్రిస్టన్ స్టబ్స్ (38లి) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 163 పరుగులు చేసింది.

## పిచ్ క్యూరేటర్లపై డీకే విమర్శలు



ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఫ్రాంచైజీలు.. పిచ్ క్యూరేటర్ల మధ్య జరుగుతున్న వివాదానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మెంటార్, బ్యాటింగ్ కోచ్ దినేశ్ కార్తీక్ మరింత ఆజ్యం పోసాడు. తాము కోరిన పిచ్‌ను బెంగళూరు క్యూరేటర్ సిద్ధం చేయలేదని తెలిపాడు. అతను తయారు చేసిన చెత్త పిచ్‌ల కారణంగానే బెంగళూరు వేదికగా జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఆర్సీబీ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌లు.. పిచ్ క్యూరేటర్లపై విమర్శలు గుప్పించారు. పిచ్ క్యూరెటర్లు తమకు హోమ్ అడ్వాంటేజ్ లేకుండా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రతీ టీమ్ తమకు అనుకూ లంగా పిచ్‌లను తయారు చేసుకొని హోమ్ అడ్వాం టేజ్‌ను ఉపయోగించుకుంటుంది. కానీ ఈ సీజన్‌లో చాలా జట్లు హోమ్ గ్రౌండ్‌లో ఓటమి పాలవుతున్నాయి. అదేం విచిత్రమో గానీ.. ఈ సీజన్‌లో బయటి వేదికలపై దుమ్ము రేపుతున్నఆర్సీబీ.. సొంతగడ్డపై మాత్రం తేలిపోతుంది. రెండు వరుస విజయాల తర్వాత చిన్నస్వామి స్టేడియంలో ఆడిన తొలి మ్యాచ్‌లో ఓడిన ఆర్సీబీ.. గత మ్యాచ్‌లో వాంఖడే వేదికగా ముంబైపై సంచలన విజయాన్నందుకుంది. కానీ మళ్లీ సొంత మైదానంలో తేలిపోయింది. బుధవారం బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఆర్సీబీని చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన దినేశ్ కార్తీక్.. స్లో పిచ్‌ల కారణంగా తమ జట్టు ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. కేఎల్ రాహుల్‌ను ఔట్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. 'టీ20 క్రికెట్‌లో పరుగుల వరద పారితేనే అటు బ్రాడ్ కాస్టర్స్.. ఇటు అభిమానులకు పండుగ. ప్రేక్షకులు బౌండరీలనే ఎక్కువగా ఇష్టపడుతారు. మా రెండు హోమ్ మ్యాచ్‌లకు మంచి వికెట్ తయారు చేయాలని క్యూరేటర్‌ను కోరాం. బ్యాటింగ్ అనుకూలంగా ఉంటే పిచ్‌లు రెడీ చేయమని చెప్పాం. కానీ రెండు మ్యాచ్‌ల్లో స్లో వికెట్ తయారు చేశాడు. ఈ రెండు పిచ్‌లు బ్యాటింగ్‌కు సవాల్‌గా మారాయి. అయినా మా బ్యాటర్లు క్రీజులో ఉండి పోరాడే ప్రయత్నం చేశారు. కానీ స్ట్రైక్ రొటేట్ చేయడం.. షాట్స్ ఆడటం కష్టమైంది. పిచ్‌కు తగ్గట్లు మా దూకుడును నియంత్రించుకునే ప్రయత్నం చేశాం. కానీ ఇది టీ20. షాట్స్ ఆడాల్సిందే. మా బ్యాటర్లు కొందరు పరుగులు రాబట్టారు. మేం క్యూరేటర్‌తో చర్చించే ప్రయత్నం చేస్తాం. అతనిపై మాకు నమ్మకం ఉంది. మా నుంచి మేం చేయాల్సింది చేస్తాం. పిచ్ స్లోగా ఉన్నా.. మా ఆటగాళ్లు అద్భుతంగా పోరాడారు. బౌలర్లు చెలరేగడంతో ఢిల్లీ 50/4కే పరిమితమైంది. ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్‌లో ఒక్కరిని ఔట్ చేసినా మాకు విజయం దక్కేది. ఈ ఇద్దరూ హై క్వాలిటీ ఇంటర్నేషనల్ ప్లేయర్స్.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు.

## రూ.110 కోట్ల ఒప్పందాన్ని వదిలేసిన కోహ్లీ!



భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఒక కీలక నిర్ణయం తీసుకున్నాడు. జర్మన్ స్పోర్ట్స్ బ్రాండ్ ప్యూమాతో తన రూ.110 కోట్ల ఒప్పందాన్ని ముగించాడు. విరాట్ కోహ్లీ ప్యూమా బ్రాండ్‌తో ఎనిమిదేళ్ల అనుబంధం కలిగి ఉన్నాడు. ప్యూమా బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న విరాట్ కోహ్లీ.. రూ.110 కోట్ల విలువైన ఒప్పందాన్ని కలిగి ఉన్నాడు. అయితే తాజాగా విరాట్ కోహ్లీ ఈ డీల్‌ను వదులుకునేందుకు సిద్ధమయ్యాడని తెలిసింది. విరాట్ కోహ్లీ ఇప్పుడు బిజినెస్ రంగంలో అద్భుతంగా రాణిస్తున్నాడు. తన సొంత బ్రాండ్ అయిన వన్8 కంపెనీని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉన్నాడు. స్పోర్ట్స్‌వేర్, ఫుట్ వేర్, దుస్తులు వంటి విభాగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న వన్ 8ను మరింత విస్తరించేందుకు విరాట్ కోహ్లీ కీలక నిర్ణయం తీసుకున్నాడు. విరాట్ కోహ్లీ ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకెళ్తున్నాడు. విరాట్ కోహ్లీ క్రీడా అథ్లెటిక్ కంపెనీ అజిలిటాస్ లో పెట్టుబడిదారుడిగా చేరనున్నట్లు తెలుస్తోంది. అజిలిటాస్ కంపెనీని అభిషేక్ గంగూలీ 2023 సంవత్సరంలో ప్రారంభించారు. అభిషేక్ గతంలో కోహ్లీని ప్యూమాతో పని చేసేలా ఒప్పించాడు. 2017 సంవత్సరం నుంచి కోహ్లీ ప్యూమాకు బ్రాండ్ అంబాసిడర్ గా ఒప్పందాన్ని కలిగి ఉన్నాడు. విరాట్ కోహ్లీకి సొంత బ్రాండ్ వన్8 ఉంది. దీనిని విరాట్ కోహ్లీ 2017 సంవత్సరంలో ప్రారంభించారు. విరాట్ కోహ్లీ ఇప్పుడు తన వన్8 బ్రాండ్ ను అజిలిటాస్ ద్వారా గ్లోబల్ మార్కెట్లోకి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అజిలిటాస్ అభివృద్ధిలో వన్8 కీలక భాగస్వామిగా మారుతుంది. ప్యూమా ప్రతినిధి కూడా విరాట్ కోహ్లీ డీల్ ముగిసిన విషయాన్ని ధ్రువీకరించారు. ప్యూమా ప్రతినిధి మాట్లాడుతూ.. "క్రికెటర్, బ్రాండ్ అంబాసిడర్ విరాట్ కోహ్లీతో తన దీర్ఘకాల భాగస్వామ్యం ముగింపును స్పోర్ట్స్ బ్రాండ్ ప్యూమా ఇండియా ధ్రువీకరిస్తోంది. ప్యూమా విరాట్ భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలియజేస్తోంది. చాలా సంవత్సరాలుగా కోహ్లీతో అద్భుతమైన అనుబంధం ఉంది. " అని అన్నారు. అంటే దీని అర్థం ప్యూమా కోహ్లీ భవిష్యత్ కు శుభాకాంక్షలు తెలిపింది. కోహ్లీతో కలిసి పనిచేయడం గొప్ప అనుభవమని ఆయన అన్నారు. ఈ విషయాన్ని మింట్ నివేదించింది.

## ప్రియాంష్ ఆర్యపై ప్రీతి ఎమోషనల్ ట్వీట్




పంజాబ్ కింగ్స్ యువ బ్యాట్స్‌మన్ ప్రియాంష్ ఆర్య తన అద్భుతమైన ఆటతీరుతో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిన నేపథ్యంలో, బాలీవుడ్ నటి, సహ యజమాని ప్రీతి జింటా తనపై ప్రేమను, గర్వాన్ని హృదయ పూ-ర్వకంగా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 8, 2025న కొత్తగా నిర్మించబడిన ముల్లాన్‌పూర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ప్రియాంష్ ఆర్య చెన్నై సూపర్ కింగ్స్‌పై అజేయ సెంచరీతో (42 బంతుల్లో 103 పరుగులు) చరిత్ర సృష్టించాడు. అతని పర్ఫార్మెన్స్ కేవలం అభిమానులను, జట్టును మాత్రమే కాదు, ప్రీతి జింటా వంటి యజమానులను కూడా ఆకర్షించింది. ఆ మ్యాచ్ అనంతరం, ప్రీతి జింటా (మాజీ ట్విట్టర్) ద్వారా ఒక భావోద్వేగ గమనికను పంచుకున్నారు. "నిన్న రాత్రి చాలా ప్రత్యేకంగా మారింది. మేము ఒక లెజెండ్ గర్జనను చూశాం, ఒక ప్రకాశవంతమైన నక్షత్రం జన్మించడాన్ని చూశాం!" అంటూ ఆమె మొదలుపెట్టారు. కొన్ని రోజుల క్రితం ప్రియాంష్‌ను మొదటిసారి కలిసినప్పుడు అతను సిగ్గుపడేలా, నిశ్శబ్దంగా ఉన్నాడని, మాట్లాడేందుకు కూడా ముందుకురాలేదని ఆమె చెప్పారు. అయితే మైదానంలో అతని ఆటతీరు దాని పూర్తి విరుద్ధంగా ఉండటం అద్భుతం అని ఆమె పేర్కొన్నారు. "ముందుగా మైదానంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేసి, 42 బంతుల్లో 103 పరుగులు చేయడం చాలా గొప్ప విషయం. నిన్ను చూసి ఎంతో గర్వంగా ఉంది ప్రియాంష్," అని ప్రీతి పేర్కొన్నారు. "మాటల కంటే చర్యలు ఎలా బిగ్గరగా మాట్లాడతాయో నువ్వే ఉదాహరణ. నవ్వుతూ, ప్రకాశిస్తూ ఉండి మైదానంలోనూ బయటనూ అందరికీ స్ఫూర్తిగా ఉండి," అంటూ ఆమె ఎమోషనల్ మెసేజ్‌ను ముగించారు. పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 219/6 భారీ స్కోరు చేసింది. ఈ స్కోరులో ప్రధాన హీరోగా నిలిచిన ప్రియాంష్ ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతని ఇన్నింగ్స్ ధాటికి చెన్నై బాగా యత్నించినప్పటికీ 201/5 స్కోరుతో 18 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యింది. ఈ విజయంతో పంజాబ్ ఈ సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లలో మూడవ విజయం నమోదు చేసి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ ప్రియాంష్ ఆర్యకు కేవలం ఒక గేమ్‌నే కాదు, జీవితాన్ని మార్చిన ఘట్టంగా మారింది. మైదానంలో ఓ యువ ఆటగాడు ఎలా తన ప్రతిభను ప్రపంచానికి చాటగలడో ఈ మ్యాచ్‌లో ప్రియాంష్ చేసిన పర్ఫార్మెన్స్ దానికి ప్రతీకగా నిలిచింది. ప్రీతి జింటా తన ఎమోషనల్ హార్ట్‌ఫెల్ట్ మెసేజ్‌తో ఆ అభినందనకు ఓ విలక్షణ ముద్ర వేసింది. "రోర్ ఆఫ్ ఎ లెజెండ్" అన్న మాటలు ప్రియాంష్ ఆర్య పేరిట క్రికెట్ అభిమానుల గుండెల్లో నిలిచిపోయాయి.

# ఎటూ తేల్చుకోలేక పోతున్న ఐశ్వర్య



సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ ఆర్టిస్టులకు నిద్ర పట్టనీయవు. ఒకవేళ సక్సెస్ వస్తే ఆ సక్సెస్ ను ఎలా నిలుపుకోవాలా అని ఆలోచిస్తూ తర్వాతి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అదే ఫ్లాప్ అయితే తర్వాతి సినిమా అయినా ఇంకా బెటర్ గా ఉండాలని ఆ కోణంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అందుకే ఆర్టిస్టుని హిట్టూ, ఫ్లాపూ ఊపరాడనీయకుండా చేస్తాయంటారు. ఇప్పుడు తెలుగమ్మాయి ఐశ్వర్యా రాజేష్ కూడా అలాంటి పరిస్థితే ఎదుర్కొంటుంది. ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు తమిళంలోనే బాగా పాపులరైంది. తమిళంలో ఐశ్వర్య రాజేష్ ఎన్నో సినిమాలు చేసింది. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో ఐశ్వర్యా రాజేష్ ఈ ఏడాది మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే.

ఆ సినిమాలో భాగ్యం పాత్రలో ఐశ్వర్యా రాజేష్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. వెంకటేష్ తో పోటీ పడి మరీ ఐశ్వర్య ఆ సినిమాలో నటించింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో పాటూ అమ్మడి పాత్రకు కూడా మంచి ప్రశంసలు రావడంతో ఐశ్వర్యకు వరుస ఆఫర్లు వస్తాయని, ఆమె కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పటివరకు ఐశ్వర్య తన నెక్ట్స్ తెలుగు సినిమాను ఇంకా అనౌన్స్ చేయలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అందుకున్న సక్సెస్ ను కంటిన్యూ చేయాలని ఐశ్వర్యా రాజేష్ ఎంతో జాగ్రత్తగా ఉంటూ తర్వాతి సినిమాల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఎటూ తేల్చుకోలేకపోతుంది. కాస్త లేటైనా సరే మంచి కథ వచ్చే వరకు సినిమాను ఒప్పుకోకూడదని డిసైడింది ఐశ్వర్యా. ఆల్రెడీ రెండు స్క్రిప్ట్స్ ను పూర్తి చేసిన ఐశ్వర్య ఈ ఏడాది తర్వాత వాటిని అనౌన్స్ చేసే ఛాన్సుంది. తమిళంలో కరుప్పర్ నగరం, మోహన్ దాస్ మరియు తీయావర్ కులైగల్ నడుంగ సినిమాలకు కమిట్ అయిన ఐశ్వర్యా ఆల్రెడీ షూటింగ్ లో ఉన్న కన్నడ సినిమా ఉత్తరాకాండలో కూడా నటిస్తోంది. త్వరలోనే ఐశ్వర్య తన తెలుగు సినిమాను ప్రకటించే అవకాశముంది.

# నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష

సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.





# హీటెక్కించేలా తమన్నా 'నషా'

బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'రైడ్ 2' (%=ఖఅం% 2) మే 1న విడుదల కానుంది. రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇదొక క్రైమ్ డ్రామా కాన్వాస్ మీద రూపొందుతున్న ప్రాజెక్ట్. మొదటి భాగం విజయవంతమైన తరుణంలో 'రైడ్ 2'పై ప్రేక్షకుల ఆసక్తి పెరిగింది. ఇక ఇప్పుడు ఈ సినిమాకు తమన్నా స్పెషల్ సాంగ్ "నషా" అదనపు ఆకర్షణగా మారింది. తాజాగా విడుదలైన "నషా" అనే ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. టి-సిరీస్ మ్యూజిక్ ద్వారా విడుదలైన ఈ సాంగ్‌కు ఇప్పటికే లక్షల్లో వ్యూస్ వచ్చాయి. తమన్నా గ్లామరస్ లుక్, ఎనర్జిటిక్ డాన్స్ స్టెప్పులు.. ఇవన్నీ మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ పాటలో ఆమె గోల్డెన్ టాప్, వైట్ స్కర్ట్ లుక్‌లో కనిపించి ఓ రేంజ్‌లో సర్ ప్రైజ్ చేసింది. ఈ పాటకు జాస్మిన్ శాండ్‌లాస్, సచేత్ టాండన్, దివ్య కుమార్, సుమంతో ముఖర్జీ కలిసి గానం చేశారు. జానీ సాహిత్యం అందించగా, మ్యూజిక్‌ను 'వైట్ నాయిస్ కలెక్టివ్' అందించింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్స్ పని చేసిన ఈ పాటలో వినిపించే రిథమ్, హుక్ లైన్స్ అన్నీ యూత్‌ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తమన్నా స్టెప్పులు ఆకట్టుకుంటున్నాయి. పాట చిత్రీకరణ గ్రాండ్ గా జరగగా, మాస్ క్లాస్ ఆడియెన్స్‌కి ఇది పక్కా విజువల్ ఫీట్ లాగా మారింది.



# మే 9ననే హరిహర వీరమల్లు విడుదల

## ర్యూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు.

హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటించారు. అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉండడంతో ఈ సినిమా షూటింగ్ లేట్ అయింది. ముందుగా మార్చి 28న విడుదల చేయాలని భావించినా.. మే 9కు వాయిదా వేశారు.



# మాస్ జాతరతో వస్తోన్న రవితేజ

వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. -టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడి కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు- చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ-శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అభిమానులకు ఈ 'మాస్ జాతర' పండుగలా మారనుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463